ప్రజాస్వరం
PRAJASWARAM తెలుగు దినపత్రిక

Bullet Edition

శుక్రవారం 21 మార్చి 2025 www.prajaasawaramdaily.com 2 pm

## గ్రామీణరోడ్లకు టోల్ విధించం

### ఆ ఆలోచన లేదు: మంత్రి కోమటిరెడ్డి

హైదరాబాద్ : రాష్ట్ర రహదారులకు టోల్ విధించే ఆలోచన లేదని మంత్రి కోమటిరెడ్డి తెలిపారు. కాంట్రాక్టర్లకు ఇవ్వాల్సిన 40శాతం కూడా ప్రభుత్వమే చెల్లిస్తుందన్నారు. ఆరు నెలలకో.. మూడు నెలలకో కాంట్రాక్టర్లకు చెల్లిస్తామన్నారు. ప్రతి గ్రామం నుంచి మండలానికి డబుల్ రోడ్ వేయిస్తామన్నారు. బీఆర్ఎస్ హయాంలో సిరిసిల్ల, సిద్దిపేట, గజ్వేల్‌కే రోడ్లు వేశారన్నారు. ఆ మూడు చోట్ల రోడ్లకు చివరకు సింగరేణి నిధులు కూడా వాడారన్నారు. ఛాలెంజ్ చేస్తున్నా.. రాష్ట్రమంతా తిరిగి చూద్దామా? అని సవాల్ విసిరారు.

### ఆర్అండ్ బీ పనుల లెక్కలు తీద్దాం : హరీశ్ రావు

మంత్రి కోమటిరెడ్డి విసిరిన ఛాలెంజ్‌ను స్వీకరిస్తున్నానని హరీష్ రావు అన్నారు. బీఆర్ఎస్ హయాంలో ఆర్అండ్‌బీ పనుల గురించి లెక్కలు తీద్దామన్నారు. ఒక రోజు రోడ్ల గురించి ప్రత్యేకంగా చర్చిద్దామన్నారు.

### రోడ్లు లేక పిల్లనిచ్చే పరిస్థితి లేదు : స్పీకర్ ప్రసాద్

ష్ట్రమంతా రోడ్లు వేశామని హరీశ్‌రావు చెప్పారని సభాపతి ప్రసాద్ తెలిపారు. మా వికారాబాద్ జిల్లాలో రోడ్లు లేక పిల్లనిచ్చే పరిస్థితి కూడా లేదన్నారు.



# మాంద్యం మంటలు

## వార్ ఆఫ్ .. హరీశ్ వర్సెస్ భట్టి

## నీళ్లు నిందలు

గత కాంగ్రెస్ పాలనలో తెలంగాణ ప్రాంతంలో ప్రాజెక్టులు కట్టకపోవడం వల్ల నీటి కేటాయింపులు జరగకపోవడం వల్ల ఆరోజు ఉన్న నీటి ప్రాతిపదికన వాటర్ ఈయర్ కు తాత్కాలికమైన అగ్రిమెంట్ చేశారు. అందులోనే స్పష్టంగా కేసీఆర్, హరీశ్ సంతకం పెట్టారంటారు. పెట్టింది ఒక వైపు ఏపీ అడ్వైజర్ ఆదిత్యనాథ్ ..ఈరోజు మీ అడ్వైజర్గా పెట్టుకున్నారు కదా? తెలంగాణ నుంచి జోషి వీరు అగ్రిమెంట్పై సంతకం పెట్టారు

- హరీశ్ రావు

కృష్ణా నది జలాలకు సంబంధించి మొన్న గౌరవ ముఖ్యమంత్రి స్పష్టంగా చెప్పారు. ఉత్తమ్ కుమార్ రెడ్డి ఇరిగేషన్ మంత్రిగా ఉన్నారు. కచ్చితంగా.. మేం కూడా చర్చిస్తాం సమయం ఇవ్వండి ఎవరు పొరబాటు చేశారు. ఎవరి వల్ల ఈ విధంగా అయ్యింది .. ఎవరి పాపం.. ఎవరిపైనా అని స్పష్టంగా మాట్లాడదాం.

- మంత్రి శ్రీధర్ బాబు





రాష్ట్రంలో ఉన్నది ఆర్థిక మాంద్యం కాదు ప్రభుత్వ బుద్ధి మాంద్యం అన్న హరీశ్ సభాపతితో వాదన చేయడం సరికాదు : భట్టి

‘రాష్ట్రంలో ఉన్నది ఆర్థికమాంద్యం కాదు. ఇది ప్రభుత్వ బుద్ధి మాంద్యం. ముఖ్యమంత్రి సభానాయకుడిగా నిలబడి గుడ్డలు ఊడదీసి కొడతా? బట్టలు విప్పి ఊరేగిస్తా అని మీరు ఆయనకు ఎందుకు చెప్పలేకపోయారు. బుద్ధి మాంద్యం అంటే మీ ఆలోచన విధానంలో తప్పుందన్నా.

-హరీశ్ రావు

బుద్ధి మాంద్యం మాట పొరపాటై పోయింది. నేను విత్ డ్రా చేసుకున్నా అని చెప్పి ప్రసంగాన్ని కొనసాగించాలి గానీ సభాపతితో కూడా వాదన చేయడం నేనేమన్నాను.. వారెమన్నారు వారు మాట్లాడేటప్పుడు చెప్పలేదు మాకు ఇప్పుడే చెబుతున్నారు.. మొన్న జగదీశ్ రెడ్డి మాట్లాడడం కోసం ప్రయత్నం చేసి అదే ప్రయత్నంలో వారు అలాగే చేస్తున్నారు’

- భట్టి విక్రమార్క, డిప్యూటీ సీఎం

## అమ్మకాలు.. ఆగ్రహం

### హరీశ్ రావు వర్సెస్ కోమటిరెడ్డి





భూములను అమ్మొద్దని ఆక్షేపించిన నోటితోనే ఇప్పుడు భూముల అమ్మకానికి సిద్ధమయ్యారు. మొత్తంగా 50 వేల కోట్ల ఆస్తులు తాకట్టు పెట్టి లేదా ఆస్తులను అమ్ముతున్నారు. అందిన కాడికి అమ్ముడు. విచ్చలవిడిగా అప్పులు చేస్తున్నారు. ఇదేనా మీ మార్క్ పాలన?

- హరీశ్ రావు

మేం లక్ష కోట్లు విలువ చేసే ఓటర్ రింగ్ రోడ్ ను సృష్టించాం. అయితే రోడ్డును ఎవరైనా అమ్ముకుంటారా?. హరీశ్ రావు.. భూముల అమ్మకాల గురించి మాట్లాడుతున్నారు.. హరీశ్ రావు వెనుక ఇద్దరు ముగ్గురు ఉన్నారు. హరీశ్ రావు మొత్తం తెలియదు. అన్ని తెలుసుకుని మాట్లాడండి

- కోమటిరెడ్డి

## కర్ణాటక అసెంబ్లీని కుదిపేసిన హనీట్రాప్!



### ఈ విచారణ పక్కన పెట్టి.. ముస్లిం కోటా బిల్లు పాస్ చేయడంపై బీజేపీ విమర్శలు

### కేసు నమోదై, దర్యాప్తులో ఎవరి ప్రమేయం ఉన్నట్లు తేలినా కేసులు : సీఎం సిద్ధరామయ్య

బెంగళూరు : కర్ణాటకలో మంత్రులు సహా అనేకమందిపై హనీ ట్రాప్ వ్యవహారం తీవ్ర దుమారం రేపుతోంది. ఈ విషయాన్ని అసెంబ్లీలో ప్రస్తావించిన బీజేపీ ఎమ్మెల్యేలు సభా కార్యకలాపాలను అడ్డుకున్నారు. ఈ వ్యవహారంపై సీబీఐ దర్యాప్తు జరిపించాలంటూ పెద్దపెట్టున నినాదాలు చేయడం సహా స్పీకర్ పోడియంను చుట్టుముట్టారు. హనీ ట్రాప్ పై విచారణను పక్కనపెట్టి, ప్రభుత్వం ముస్లిం కోటా బిల్లును పాస్ చేయడాన్ని విమర్శిస్తూ స్పీకర్ చుట్టూ చేరి నిరసన తెలిపారు. బీజేపీ సభ్యుల తీరుపై...కర్ణాటక సీఎం సిద్ధరామయ్య ఆగ్రహం వ్యక్తంచేశారు. ఒకసారి కేసు నమోదై, దర్యాప్తు ప్రారంభం అయితే..హనీట్రాప్ లో ఎవరి ప్రమేయం ఉన్నట్లు తేలినా... కఠినచర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. తమ ప్రభుత్వానికి ఎవరినీ రక్షించే ఉద్దేశం లేదన్న ఆయన చట్టప్రకారం నిందితులకు శిక్ష పడుతుందని తెలిపారు. ఉన్నతస్థాయి కమిటీతో విచారణ జరిపిస్తామని హోంమంత్రి జి.పరమేశ్వర హామీ ఇచ్చినప్పటికీ బీజేపీ నేతలు అనవసర రాద్ధాంతం చేస్తున్నారని సీఎం విమర్శించారు. ఈ దశలో సభ కొద్దిసేపు వాయిదాపడింది. కర్ణాటకకు చెందిన అనేకమంది రాజకీయ నేతలు హనీ ట్రాప్ లో చిక్కుకుపోయారని కర్ణాటక సహకార శాఖ మంత్రి రాజన్న ఇటీవల అసెంబ్లీలో ప్రకటించడం తీవ్ర చర్చనీయాంశమైంది. 48 మంది ఇందులో బాధితులుగా ఉన్నారని మంత్రి పేర్కొన్నారు. సీడీలు, పెన్ డ్రైవ్ లలో వారి అసభ్య వీడియోలు ఉన్నాయన్నారు. ఇది ఏ ఒక్క పార్టీకో పరిమితం కాలేదన్నారు. ఈ అంశంపై ఇవాళ అసెంబ్లీలో దుమారం రేగింది.

## గుర్తింపును తప్పుడు పనులకు ఉపయోగించొద్దు

### బెట్టింగ్ యాప్స్ పై సీపీఐ నేత నారాయణ

హైదరాబాద్: కళామతల్లి ఇచ్చే గుర్తింపును తప్పుడు పనులకు ఉపయోగించొద్దు అని సీపీఐ నేత నారాయణ అన్నారు. బెట్టింగ్ యాప్స్ పై ఆయన స్పందించారు. సినీ నటులను ప్రజలు అనుసరిస్తారన్నారు. నటులకు సినిమాలు కాకుంటే ఓటీటీ అవకాశాలు ఉన్నాయన్నారు. ఇంకా బెట్టింగ్ ప్రయోషన్లు ఎందుకు అని ప్రశ్నించారు. గతంలో కోకాకోలా కంపెనీకి చిరంజీవి యాడ్స్ చేశారని గుర్తు చేశారు. దీనిపై చిరంజీవికి లేఖ రాశానన్నారు. ఒక వైపు రక్తదానం చేస్తూ మరో వైపు రక్తాన్ని దెబ్బతీసే డ్రింక్ లను ఎలా ప్రయోట్ చేస్తారని ప్రశ్నించానని చెప్పారు. కాంట్రాక్టు గడువు ముగిశాక మళ్లీ యాడ్స్ చేయనన్నారన్నారు. ఇప్పటికీ చిరంజీవి అలాగే ఉన్నారన్నారు.



## బిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి అధిగమించాం

### కేంద్రమంత్రి కిషన్ రెడ్డి



హైదరాబాద్ : బిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తిని అధిగమించామని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి అన్నారు. సమర్థమైన పద్ధతుల్లో ఉత్పత్తిని పెంచామన్నారు. ప్రధాని మోదీ నేతృత్వంలోనే ఇది సాధ్యమైందన్నారు. ఇంధన రంగంలో భారత్ దూసుకెళ్తోందన్నారు. బొగ్గు గని కార్మికుల కృషి రికార్డు స్థాయిలో ఉత్పత్తి అవుతుందన్నారు. దేశ ఆర్థికాభివృద్ధికి ఇది తోడ్పడుతుందన్నారు. బిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తిని అధిగమించామన్నారు.

## హైకోర్టు ముందుకు శ్యామల క్వాష్ పిటిషన్

### నేడు విచారణ చేపట్టనున్న న్యాయస్థానం



హైదరాబాద్ : యాంకర్ శ్యామల హైకోర్టును ఆశ్రయించారు. బెట్టింగ్ యాప్ కేసులో తనపై నమోదైన ఎఫ్ఐఆర్‌ను క్వాష్ చేయాలని ఆమె పిటిషన్ వేశారు. దీనిపై నేడు రాష్ట్ర ఉన్నత న్యాయస్థానంలో విచారణ జరగనుంది. బెట్టింగ్ యాప్ లను ప్రమోట్ చేసినందుకు పంజాగుట్ట ఠాణాలో శ్యామలపై కేసు నమోదైన విషయం తెలిసిందే. సోషల్ మీడియాలో ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్‌లకు ప్రచారం చేసిన కేసులో టీవీ యాంకర్ విష్ణుప్రియ, సోషల్ మీడియా ఇన్‌ఫ్లూయెన్సర్ రీతూ చౌదరిలను పంజాగుట్ట పోలీసులు గురువారం సుదీర్ఘంగా విచారించిన విషయం విదితమే.

## నిమిషానికి రూ.కోటికి పైగా అప్పులు

### ఇది కాంగ్రెస్ ప్రభుత్వం పరిస్థితి : ఏలేటి మహేశ్వర్‌రెడ్డి

నిమిషానికి రూ.కోటికి పైగా కాంగ్రెస్ ప్రభుత్వం అప్పులు చేస్తోందని ఏలేటి మహేశ్వర్ రెడ్డి అన్నారు. తెలంగాణ అప్పు రూ.8.6 లక్షల కోట్లుగా ఉందన్నారు. రోజుకు రూ.1700 కోట్లకు పైగా కాంగ్రెస్ సర్కారు అప్పు చేస్తోందన్నారు. కులగణన సర్వేలో రాష్ట్ర జనాభా 3.54 కోట్లుగా తేలిందన్నారు.. రాష్ట్రంలో ఒక్కో వ్యక్తిపై రుణభారం రూ.2.27 లక్షలుగా ఉందన్నారు. పెద్దఎత్తున రుణాలుంటే తెలంగాణ ఎలా అభివృద్ధి చెందుతుందో చెప్పాలని తెలిపారు. యూపీఏ కంటే ఎన్డీఏ హయాంలో ఆర్థిక సంఘం నిధులు పెరిగాయని, యూపీఏ హయాంలో రాష్ట్రాలకు కేంద్ర పన్నుల్లో 32 శాతం వాటా ఉండేదన్నారు.